నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం ఫిబ్రవరి 24, 2024 www.navatelangana.com

ఉచిత పశు వైద్య శిబిరం



నవతెలంగాణ - మహమ్మదాబాద్

హెరిటేజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు వైద్యశిభిరాలను పాడి రైతులు సద్వినియోగపరుచుకోవాలని నంచర్ల హెరిటేజ్ డైరీ మేనేజర్ షరీఫ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ముకర్లబాద్ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే పశువుల ఆరోగ్యం చాలా ముఖ్యమని పాడి పశువుల ఆరోగ్యం కోసం తమ సంస్థ ద్వారా అన్ని రకాల వ్యాధులకు మందులు ఉచితంగా ఇస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో నంచర్ల హెరిటేజ్ డైరీ మేనేజర్ హాజీ షరీఫ్, సూపర్వైజర్ చిన్నయ్య , ఆనంద్ బైకని రాములు ,గొల్ల కృష్ణయ్య, పాడి రైతులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యార్థినీలకు సన్మానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పాలమూరు విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవం సందర్భంగా గోల్డ్ మెడల్ కు ఎంపికైన విద్యార్థినీలను శ్రీ వాసవి డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యం సన్మానించింది. శుక్రవారం స్థానిక కళాశాలలో కరస్పండేట్ శ్రీనివాసయ్య అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్ ప్రిన్సిపాల్ కొండస్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంటున్న శ్రీ వాసవి డిగ్రీ కళాశాల విద్యార్థులైన దివ్య, మౌనిక, పూజా లతిక విద్యా ర్థులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్ ,కళాశాల అధ్యాపక బృందం సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర పథకాలన్నీ.. ప్రచార ఆర్భాటమే ?

- కానరాని భారత్ బియ్యం
- బియ్యం ధరలు మార్కెట్‌లో రూ. 70లు
- ఆందోళనలో పాలమూరు ప్రజలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు ఆశాజనకంగా ఉన్నా...వాటిని అమలు చేసే చిత్త శుద్ధి పాలకుల్లో కనిపించడం లేదని పలువురు తెలిపారు.ఈసారి పాలమూరు జిల్లాలో ఆశించిన స్థాయిలో వరి దిగుబడి రాలేదు. వ్యాపారులు కిలో రూ. ఐదు రూపాయల నుంచి ఏడు రూపాయల వరకు అమ్ముతున్నారు.మద్యతరగతికి చెందిన వారు చిరుద్యోగులు నిరుపేదలకు బియ్యం సమస్య తీవ్రంగా మారింది. సన్న బియ్యం క్వింటాలుకు రూ. 5 వేల నుంచి 7 వేలకు చేరింది. ఇంకా పాత బియ్యమైతే మరింత అధికంగా ధరలున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో కేంద్రం భారత్ బియ్యం పథకాన్ని తీసుకొస్తున్నామని ప్రకటించింది. గతేడాది మార్చి ఏడు నాడు బియ్యం పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పింది. అయితే ఇంటర్‌నెట్‌లో ప్రచార హోర్డింగ్‌లో మాత్రం బియ్యం గురించి బాగా ప్రచారం చేసుకుంటూ... పేదలకు బియ్యం పంపిణీ చేయడంలో కేంద్రం పూర్తిగా విఫలమైయ్యింది. ముఖ్యంగా పథకం ప్రారంభం సమయంలోనే దాని విధివిధానాలను తెలియ చేయాల్సింది. భారత్ బియ్యాన్ని కిలో రూ. 29 లని ప్రచారం చేసుకున్నారు. వీటిని నాఫెడ్ నేషనల్ అగ్రికల్చర్ కోఆపరేటీవ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రజలకు అందిస్తామని చెప్పారు. అయితే ఈ పథకం గ్రామీణ ప్రాంతాలల్లో ఎక్కడా అమలు కావడం లేదని పలువురు తెలిపారు.కనీసం హైదరాబాద్ వంటి పెద్ద నగరాలల్లో సైతం పేదలకు ఈ బియ్యం అందడం లేదనే విమర్శలు న్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేదన్న కారణం చూపి ఈ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయకుండా కేంద్రం వివక్ష చూపుతున్నారనే విమర్శలు వస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాలో 12 వేల6,01 రేషన్ కార్డులున్నాయి. అంత్యోదయ కార్డులు మరో 2 వేలు ఉన్నాయి.ముఖ్యంగా బయటి మార్కెట్‌లో బియ్యం కొనుగోలు చేయని వారికి ఈ పథకం సౌకర్యంగా ఉంటుంది.సన్నం బియ్యం కావడంతో వారమైనా నాణ్యమైన ఆహారం తింటామనే బరోసా కల్గింది. అయితే కేంద్ర పథకాల అమలులో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే పేదలకు చేరడం లేదనే విమర్శలున్నాయి. ఇక చెంచులు, గిరిజనులు మైదాన ప్రాంతాలల్లో ఉండే నిరుపేదలకు సన్న బియ్యం లభిస్తాయన్న ఆశ నీరుగారిపోతుంది.





(ఫైల్ ఫోటో)



సన్న బియ్యం కొనలేని స్థితిలో ఉన్నాం.

బియ్యం కొనలేని స్థితిలో కేంద్రం ప్రకటించిన భారత్ బియ్యం పథకం సంతోషాన్ని కల్గించింది. అయితే ఈ బియ్యం ఇస్తామని ఏడాదిక్రితం భారత్ బియ్యం పథకం ప్రకటించి చేతులు దులుపుకున్నారు. మా పేదలకు ఈ బియ్యం అందిస్తే... ఆహార సమస్య తీరుతోంది.

ఎ.వెంకటయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా

డిజిటల్ ఇండియా వన్ నేషన్ వన్ రేషన్, ప్రధానమంత్రి గ్రామీణ ఆవాజ్‌యోజన, బేటీ బచావో బేటీ పడావో ,అనేక పథకాలు కేంద్రం ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు ఇవేవి అమలు చేయడంలేదు. గత ఏడాది మార్చి 7న భారత్ బియ్యం పథకాన్ని తీసుకొస్తున్నామని ప్రకటించింది.గత ఏడాది వరిపంట దిగుబడి తగ్గి బియ్యం కొరత ఏర్పడింది. ఇదే సమయంలో భారత్ బియ్యం ప్రకటన పాలమూరు జిల్లా ప్రజలకు ఊరట ఇచ్చింది. అయితే ఏడాది కావస్తున్నా... ప్రకటన కేవలం కాగితాలకే పరిమితమైయింది. ఇప్పటి వరకు విధివిధానాలు ఏవీ కార్యరూపం దాల్చలేదు.

కేంద్ర పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలి



పాలమూరు లాంటి జిల్లాలో బియ్యం కొరత ఏర్పడింది. బయటి మార్కెట్‌లో సన్నబియ్యంకు రెక్కలోచ్చాయి. ఈ బియ్యం కొనలేని స్థితిలో కేంద్రమే చూస్తుంది. బియ్యం తక్కువ ధరకు బియ్యం అమ్ముతామని చెబితే సంతోష పడ్డారు. అయితే పథకం అమలులో నిర్లక్ష్య ప్రదర్శన పట్ల సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

ఎ. రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం



అవిశ్వాస తీర్మాన పత్రాన్ని సొసైటీ అందజేస్తున్న డైరెక్టర్లు

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానాన్ని పెట్టి వినతి పత్రాన్ని జిల్లా సొసైటీకి అందజేశారు. గురువారం సొసైటీ సిబ్బంది విచారణ జరిపారు .దీంతో ఒక సంవత్సరం పదవి కాలం ఉండటంతో కొంతమంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మొత్తం డైరెక్టర్లు 13 మంది ఉన్నారు 13 మందిలో ఏడుగురు విశ్వాస తీర్మానంలో ఉన్నట్లు తెలిసింది.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి వివరణ ఇటీవల బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పై ప్రస్తుత జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అసభ్యకరమైన మాటలు మాట్లాడటంతో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మా ఎమ్మెల్యే తొమ్మిది సంవత్సరాలు పదవి కాలంలో ఉన్నారు.అభివృద్ధి చేశారు తెలంగాణ కోసం రాజీనామా చేశారు.దమ్ముంటే నువ్వు కూడా రాజీనామా చేసి మల్ల గెలువు అని ప్రభాకర్ రెడ్డి అనటంతో ఈ సమస్య ఏర్పడినట్లు తెలిసింది.

రైతులపై కేంద్ర ప్రభుత్వ అణిచివేతను వ్యతిరేకించండి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రైతులపై కేంద్ర ప్రభుత్వం అణిచి వేతకు ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రాజ్ కుమార్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మార్కెట్ యార్డు ముందు రైతులతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు జి రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతులపై కేంద్ర ప్రభుత్వం అణిచివేతకు వ్యతిరేకంగా రైతుల డిమాండ్లను పరిష్కరించాలని శాంతియుతంగా ధర్నా చేయాలని వస్తున్న రైతులపై భాషా వాయువు వాటర్ క్యాన్లు, ప్రయోగం, కాల్పులు జరపడం చాలా సిగ్గుచేటన్నారు. రైతాంగం ఢిల్లీ కేంద్రానికి వస్తున్న సందర్భంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం రోడ్లపైన రైతులు రానీయకుండా ఇనుపములను రోడ్లపై బిగించే రానీయకుండా విశ్వ ప్రయోగాలు చేస్తుందన్నారు. ఢిల్లీ కేంద్రానికి రాకుండా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో భారీ ఎత్తున బార్గేట్లు పెట్టిన వాటిని లెక్కచేయకుండా రైతులు ఢిల్లీ కేంద్రానికి వచ్చి ధర్నా నిర్వహిస్తుంటాయి పోలీసుల ముసుగులో ఆర్ఎస్ఎస్ బీఆర్ఎస్ గుండాలు రైతన్న దాడులు చేయడం చాలా సిగ్గుచేటన్నారు. అందులో భాగమే ఈరోజు బ్లాక్ డే కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాల స్వతంత్ర సెక్టోరియల్ ఫెడరేషన్లు సంయుక్త వేదిక పిలుపునిచ్చిందన్నారు. ఆ పిలుపులో బాగానే శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈ యొక్క బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో సంవత్సర కాలం పాటు రైతాంగము ధర్నా చేసి ఆ రైతన్న చట్టాలను వెనక్కి తీసుకోవాలని చెప్పి కూర్చుంటే ఆనాడు బీజేపీ ప్రభుత్వం ముసలి కన్నీళ్లు కార్చి రైతులకు ఈ నష్టాలను వల్ల ఉపయోగాలు ఏంటో వివరించలేకపోయానని పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చేప్పిన విషయం గుర్తుచేశారు. క్షమాపణ చేప్పిన ఈ దేశ ప్రధాని ఆరోజు ఆ హామీలను గిట్టుబాటు ధరను కల్పిస్తా అని చెప్పి నేటికీ అమలు చేయలేదన్నారు. బీజేపీ మంత్రులు నాయకులు సోషల్ మీడియాలో వాళ్ళు పెడుతున్నటువంటి అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ఇప్పటివరకు రైతులతో ఏ ఒక్కరోజు కూడా చర్చలు జరపలేదు కానీ కేంద్ర మంత్రులు వాళ్ల సమస్యల పరిష్కరిస్తామని చెప్పినా కూడా వాళ్ళు ధర్నా చేస్తున్నారు అనడం చాలా సిగ్గుచేటన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్యానా సీఎం ఎమ్మెల్ కట్టర్ హర్యానా హోం మంత్రి అనిల్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు భరత్ ,వెంకటయ్య, రైతులు ఆంజనేయులు, ప్రభాకర్, వెంకటరాములు, ఆశన్న, రాజు, మల్లేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను ఆదుకుంటుంది కేంద్ర ప్రభుత్వమే

- కేంద్ర ప్రభుత్వ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

నవతెలంగాణ- బాలానగర్

ఇటీవల జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందుతున్నాయని మళ్లీ ప్రధానమంత్రిని మోడీని ప్రధానమంత్రినిచేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బస్టాండ్ కూడలి వద్ద శుక్రవారం విజయ సంకల్ప యాత్రలో భాగంగారోడ్ షో కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు అందరికీ ఉచితంగా ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నది ప్రధానమంత్రి అని ఆమె అన్నారు. రైతులకు 6 వేల రూపాయలు ఖాతాలో జమ చేస్తున్నారన్నారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వం రావాలని కోరారు. మహిళలకు మరుగుదొడ్లు ఇంకుడు గుంతలు అంగన్వాడి ఆశ వర్కర్లను ఆదుకొంటున్నది కేంద్ర ప్రభుత్వమేనని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కోశాధికారి శాంత కుమార్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాపోతుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల త్రిపుర సుందరి, జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బాలానగర్ మండల అధ్యక్షులు శ్రీశైలం, అసెంబ్లీ కన్వీనర్ పూలమాని నరసింహులు, ప్రతాపరెడ్డి జిల్లా మెంబర్,కోట జనార్ధన్,కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.



ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు పరీక్షలు

- డీఐఈఓ శ్రీధర్ సుమన్



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఇంటర్ బోర్డు నిబంధనల మెరుపు జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ అన్నారు. శుక్రవారం పరీక్షా నిర్వాహకులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28 నుంచి మార్చి 16 వరకు నిర్వహి ంచ నున్న ఇంటర్ పరీక్షలను బోర్డు నిబంధనల మేరకు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూ.కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై ఛీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీ.యస్, డిపార్మెంటల్ అధికారులు, కస్టోడియన్లకు పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చారు. జిల్లాలో 33 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం10,976 మంది, రెండవ సంవత్సరం 10,954 మంది విద్యార్థినీ,విద్యార్థులు మొత్తం 21,930 మంది పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 9 గం. తర్వాత ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేసుకోవడానికి వీలుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7:00 గం.లకు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్ లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు తగు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో పరిశుభ్రత, తాగు నీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సహాయంతో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు,ఓఆర్ఎస్,ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మొబైల్ ఆప్ ద్వారా గైర్హాజరైన విద్యార్థుల సమాచారం అందించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ ఛీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, కస్టోడియన్లు తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాదా బై నామ బాధలు తిరిదేప్పెడు ?

- తెల్ల కాగితాలపై ఒప్పందాలు చెల్లుబాటు ఎప్పుడో
- ఈ ప్రభుత్వమైనా రైతుల భూ సమస్యలు పరిష్కరించేనా ?

తెల్ల కాగితాలపై జరిగిన భూ విక్రయాల సాదా బైనామా భూములకు క్రమబద్ధీకరణకు మోక్షం లభించడం లేదు గత ప్రభుత్వం 2020 అక్టోబర్ 12 నుండి నవంబర్ 10 వరకు రెండు విడుదలగా సాదాభాయి నామ దరఖాస్తులకు ప్రభుత్వం ఆహ్వానించింది.

నవతెలంగాణ- హన్వాడ

మండలంలో రెండు విడతలుగా జరిగిన సాదా బైనమాలు రైతులు కొంతమేరకు భూములను భూ యజమానుల దగ్గర తెల్ల కాగితాలపై రాసుకున్న వాటిని పట్టాదారు ద్వారా పట్టాలు చేసుకున్నారు కొంతమందికి తెలియకపోవడంతో మండలంలో సుమారు 3 వందలు అప్లికేషన్లు పెండింగ్లో ఉన్నాయి గత ప్రభుత్వం అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు మళ్లకసారి సాదా బైనామా భూములను క్రమబద్ధీకరించేందుకు అవకాశం కల్పిస్తా మని చెప్పడంతో రైతులు ఎదురు చూశారు కానీ గత ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసు కోలేదు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న భూ ములను క్రమబద్ధీకరిస్తారని రైతులు ఎదురు చూశారు. అదే సందర్భంలో రెవెన్యూ చట్టం మారడంతో సాదా బైనామాల క్రమబద్ధీకరణ ప్రక్రియ ఆగిపోయింది. ఆ సమయంలో పాత ఆర్ఓఆర్ చట్ట ప్రకారం దరఖాస్తులను పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ చర్యలు తీసుకున్న కోర్టు కేసులతో సాధ్యం కాలేదని రైతులు చేప్పారు. ఒక దశలో ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి చట్టంలో మార్పులు చేయాలని మంత్రివర్గం చర్చించిన అది అమలు కాలేదు.



క్షేత్రస్థాయిలో గందరగోళం

2014 జూన్ కు ముందు సాదా బైనమాలలో కొనుగోలు చేసిన భూమిని క్రమబద్ధీకరించేందుకు 2016లో అవకాశమిచ్చారు. మండలంలో సుమారు 1000 మంది కి పైగా దరఖాస్తులు చేసుకోగా కొంతమేరకు మాత్రమే పరిష్కరించారు. సరైన సమాచారం ఆధారాలు లేక కొంతమందికి తెలియక దరఖాస్తు చేసుకో లేకపోయారని గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తీసు కొచ్చారు. పార్టీలు ప్రజా సంఘాలు కూడా పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన 2020లో మరోసారి అవకాశం కల్పించారు. కానీ వాటిని పరిష్కరించడంలో గత ప్రభుత్వం విఫలమయ్యారని పలువురు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా భూములను సాగు చేస్తున్నామని కానీ మా పేరా ఇలాంటి పట్టా ఆధారాలు లేక ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు మా పేరు పట్టా ఉంటే రైతుబంధు వచ్చేదన్నారు.కొంతమందికి రైతు బీమా ద్వారా ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరిస్తే రైతులకు ఎంతో మేలు కలుగుతుందని పలు రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వానికి భారీగా ఆదాయం

సాదా బైనమాల భూములను క్రమబద్ధీకరణ చేపడితే ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తుంది తెల్ల కాగితాలపై ఒప్పందాలను గుర్తిస్తే ఆ భూముల క్రమబద్ధీకరణ సందర్భంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంది భూముల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో స్టాంప్ డ్యూటీ సర్కార్‌కు ఎక్కువ మొత్తంలోనే వస్తుందని నిపుణులు సూచిస్తున్నారు మరోవైపు మండలంలోని కాక రాష్ట్రం మొత్తంలో లక్షలలో దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి. వీటన్నింటిని జిల్లా కలెక్టర్ లాగిన్‌లకు రెవెన్యూ శాఖ పంపగా వాటిని ఆన్‌లైన్‌లోనే పరిశీలించి అర్హత లేని దరఖాస్తులను తిరస్క రించినట్లు రెవెన్యూ శాఖ అధికారులు తెలుపు తున్నారు. ఈ సమాచారం గతంలో దరఖాస్తు దారులకు అధికారికంగా తెల్పలేదని పలువురు తెలిపారు

ధనార్జన కోసమే రీ డిజైన్

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

కరువుతో అల్లాడుతున్న పాలమూరు జిల్లాలోని నారాయణపేట కొడంగల్ ప్రాంతానికి సస్యశ్యామలం చేసేందుకు రూపొందించిన జూరాల నుంచి నీటి తీసుకువచ్చే డిజైన్ మార్చి బీఆర్ఎస్ నాయకుల ధనర్జన కోసమే పాలమూరు రంగారెడ్డి శ్రీశైలం నుంచి ప్రారంభించారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ ఆరోపించారు.గత కాంగ్రెస్ పాలనలో కిరణ్ కుమార్ రెడ్డిని ఒప్పించి జీవో 69 ద్వారా నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం ఆమోదిస్తే తెలంగాణ వచ్చిన వెంటనే బీఆర్ఎస్ నాయకులు దోచుకోవాలని ఉద్దేశ్యంతో శ్రీశైలం నుంచి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి కోట్ల రూపాయలు దన్నుకున్నారని వారు ఆరోపించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు. ముందు మీ పార్టీ నాయకులు మీరు చేసిన అక్రమ సంపాదన అక్రమాల గురించి ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మీరు చేసిన తప్పులను ఒక్కొక్కటి ఇప్పుడిప్పుడే సరిచేస్తున్నామన్నారు.పాలమూరు నియోజకవర్గంలో నువ్వే ఒక పెద్ద సమస్యగా ఉంటే ప్రజలందరూ ఏకమై పరిష్కరించిన విషయం గుర్తు చేశారు. శిల్పారామం పేరుతో 18 మంది పేదల ప్లాట్లు గుంజుకొని బలవంతంగా వారికి అన్యాయం చేశావని ఆరోపించారు. 12 ఎకరాలు ఉన్న పెద్ద చెరువును నెక్లెస్ రోడ్ పేరుతో 60 ఎకరాలకు కుదించావని మిగతా భూమి ఎవరు కబ్జా చేశారని వారు ఆరోపించారు.10 ఏళ్ల అధికారంలో ఉండి మీరు ఏమి చేయలేకపోగా అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో మాపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఆస్పత్రులలో పాలకమండలిలను రాజకీయాలకు అతీతంగా నియమిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి పై స్థానిక ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసేవారు జాగ్రత్త ఉండాలని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి, రాజు, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో అధికార ప్రతినిధి పదవికి మల్లు రాజీనామా

- మీడియా సమావేశంలో వెల్లడి

నవ తెలంగాణ- జడ్చర్ల టౌన్

ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేసినట్లు పిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవి వెల్లడించారు. శుక్రవారం జడ్చర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసేందుకే ఎమ్మెల్యే ఎన్నికలలో పోటీ చేయలేదని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వచ్చానన్నారు. పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడంలోనూ నా వంతు పాత్ర పోషించానని మల్లురవి తెలిపారు. ఈ నేపథ్యంలో కొంతమంది ఢిల్లీలో అధికార ప్రతినిధి పదవి ఉంది కదా మల్లురవికి టికెట్ ఎందుకు అంటూ మాకు అవకాశం ఇవ్వండి అని కొందరు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీగా పోటీ చేసేందుకు నేను వారం రోజుల క్రితమే ఢిల్లీలో అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశానని మల్లు రవి చెప్పారు. తప్పనిసరిగా నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీలో ఉంటానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మినాజ్ ,అశోక్ యాదవ్, నిత్యానందం కౌన్సిలర్ రాజు, రమేష్ బహదూర్ ,యాదయ్య, కాజాలిముద్దీన్, ఫాహద్, ఖాజా, బాబా తదితరులు పాల్గొన్నారు



ఎమ్మెల్యే మృతికి సంతాపం



నవ తెలంగాణ - ఆత్మకూరు

సికింద్రాబాద్ అవుట్ రింగ్ రోడ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన లాస్య నందిని మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి ఆమె పార్థీవదేహానికీ శుక్రవారం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు .లాస్య నందిని ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జల పరీక్ష



నవతెలంగాణ - ఆత్మకూరు

మండలంలోని వివిధ గ్రామాలలో జిల్లా భూగర్భ జల పరిశీలకులు శుక్రవారం వివిధ ప్రాంతాలలో భూగర్భ నీటిని పరిశీలించారు. ఆత్మకూరు పట్టణంలో పోలీస్ స్టేషన్‌లోని బోరులో భూగర్భ నీటి పరీక్ష నిర్వహించారు. వివిధ సాంకేతిక సామాగ్రి ఉపయోగించి , పరిశీలించి 7.63 అనగా దా దాపు 8 మీటర్ల లోతులో నీరు ఉన్నట్లు మిషన్ ద్వారా గుర్తించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ.. ఈ పరీక్షల ద్వారా వివిధ ప్రాంతాలలో నీటి భూగర్భ నీటి ఎలా ఉంది, నీటి, వినియోగం, ఏ ప్రాంతంలో కొరత ఉంది, నీటికి సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూగర్భ " జల పరిశీలక బృందం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వంపై ప్రజాసంఘాల నిరసన

నవ తెలంగాణ - ఆత్మకూరు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్బంధ విధానాలను నిరసిస్తూ అమరచింతలో శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగింది . ఈ సందర్భంగా టీఎస్ రైతుసంఘం జిల్లా కోశాధికారి బీ.వెంకటేష్. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి. ఆర్.ఎస్.రమేష్.టీఎస్ వ్యాకస జిల్లా ఉపాధ్యక్షులు.ఎస్. అజయ్. డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు టీ. రాఘవేంద్ర. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈ శ్యాంసుందర్‌లు మాట్లాడుతూ.. 2020 లో16 నెలల పాటు రైతులు పోరాడడంతో దిగివచ్చిన ప్రధాని పార్లమెంట్ సాక్షిగారైతు లకు క్షమాపణ చెప్పి. రైతుల డిమాండ్ నెరవేరుస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఉద్యమాన్ని విరమింప చేశారని పేర్కొన్నారు. ఆ హామీలను కేంద్రం నెరవేర్చకపోవడంతో మళ్లీ రెండో దశ ఉద్యమం కు శ్రీకారం చుట్టారని, ఈ సందర్భంగా బీజేపీ ప్రభుత్వం రైతుల ట్రాక్టర్ల ర్యాలీని అడ్డుకునేందుకు డ్రోన్ ఫైరింగ్ ల ద్వారా. జాతీయ రహదారులలో ఇనుప కంచలు పెట్టి. భారీ సౌండ్ సిస్టములు పెట్టడంతో రైతుల చెవిల లోనుంచి రక్తలు వచ్చేలా. అతి క్రూరంగా రైతుల పట్ల ధమనకాండ కొనసాగిస్తున్నదని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని. రైతుల ఉద్యమ సందర్భంగా మరణించిన రైతు కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో బేక్కే కురుమన్న, వెంకటేష్ , సురేష్, ఆటో వెంకటేష్, విష్ణు, కమలాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అజ్జకోలు అబివృద్ధికి సహకరించాలి

- ఎంపీడీఓ చెన్నమ్మ



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామాన్ని ఎంపీడీఓ చెన్నమ్మ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీని పరిశీలించి ఉపాధి పనులపై ఆరా తీశారు. మొక్కల పెంపకంలో ఎలాంటి అవకతవకలు ఉండరాదన్నారు. అదేవిదంగా గ్రామంలోని పలు కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సీసీ రోడ్లను వేసేందుకు గ్రామ వాసులకు వివరించారు.పనులను పూర్తి చేసుకొని అజ్జకోలు అబివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బాలయ్య,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతుల వ్యతిరేఖ విధానాలకు నిరసనగా..

- వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు



నవతెలంగాణ - మదనాపురం

బీజేపీ ప్రభుత్వం హర్యానా ప్రభుత్వాలు కలిసి యువరైతు శుభకరణ్ సింగ్ ను పోలీసులచే కాల్చి చంపించిందని సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలినిక్సన్ ఆరోపించారు.శుక్రవారం ఎ కొత్తకోట మండల చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు యువ రైతుగా అమరుడైన శుభకిరణ్ సింగుకు నివాళులర్పించి బీజేపీ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పంజాబ్ బార్డర్ లో నిరసన చేస్తుండగా రైతు శుభకరన్ సింగును క్రూరంగా హత్య చేశారని విమర్శలు గుప్పించారు. కేంద్రం రైతుల పట్ల వ్యతిరేక ధోరణితో కొనసాగుతుందన్నారు. రైతుల హక్కులను కాలరాస్తూ గిట్టుబాటు ధరను కల్పించకుండా వ్యవహరిస్తుందని సూచించారు.బిజేపి చేస్తున్న వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు కురుమన్న, కార్యదర్శి నెల్లూరు కురుమన్న, యాదయ్య, శివన్న, మల్లేష్, కొండన్న ,వెంకటయ్య ,శ్రీను ,తిమ్మన్న, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో మాజీ సర్పంచ్ పూజలు



మదనాపురం : మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చుక్క శివ శంకర్ శుక్రవారం యాదగిరి గుట్టలోని లక్ష్మీ నరసింహ స్వామిని గ్రామ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిదంగా గురువారం మేడారం జాతరలో సమక్క సారలమ్మను దర్శించుకున్నట్లు శివశంకర్ వెల్లడించారు. దర్శించుకున్న వారిలో గ్రామ నాయకులు, మాజీ వార్డ్ సభ్యులు, యువకులు తదితరులు ఉన్నారు.

మలుపులు.. యమపురికి దారులు

- కానరాని హెచ్చరిక బోర్డు ఇబ్బందులు వాహన చోదకులు
- పట్టించుకోని అధికారులు
- సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి







నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

నిత్యం వాహనాల తో రద్దీగా ఉండే రహదారులపై ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు చర్యలు మాత్రం శూన్యం అని వాహనదారులు అంటున్నారు. ఆర్ అండ్ బీ పంచాయతీరాజ్ ప్రధాన రహదారులు పలుచోట్ల అనేక మలుపులు ఉండడంతో ప్రయాణికులు ప్రమాదాల కు గురి అవుతున్నారు. మలుపుల దగ్గర హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పెద్దకొత్తపల్లి నుంచి కొల్లాపూర్ కు వెళ్లే ప్రధాన రహదారి పై పెద్దకొత్తపల్లి బాచారం స్టేజిల మధ్యన ఉన్న మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. అలాగే పెద్ద కారు పాముల నుంచి వయా నాయనోని పల్లి మీదుగా యాపట్ల కు వెళ్లే రహదారి పై మరియు పెద్ద కారుమ పాముల నుంచి మరికల్ వెళ్లే రహదారిపై ఆర్ అండ్ బి రోడ్డు నుంచి వెళ్లే రహదారిపై, నక్కలపల్లి నుంచి వెన్న చర్లకు వెళ్లే రహదారిపై, పెద్దకొత్తపల్లి నుంచి దేవుని తిరుమ లాపూర్ వెళ్లే రహదారిపై, పెద్దకొత్తపల్లి నుంచి పసుపుల వెళ్లే రహదారిపై, పెదకారుపాముల నుంచి మరికల్ వెళ్లే రహదారిపై, సాతాపూర్ నుంచి మారేడు దిన్నే చంద్రబండ తండా రహదారులపై పలు మలుపులు ప్రమాద భరితంగా ఉన్నాయి ఈ మలపుల వద్ద ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొని ఉన్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని వాహనదారులు అంటున్నారు. అంతేకాక ఎత్తు ఫలాలతో, గుంతలమయంగా ఉన్నాయి రహదారులపై ఎన్నోమాలు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే ఇవి గురు ్తకు వస్తాయని తర్వా త పట్టించుకునే నాధుడే లేడని పలు వురు విమర్శిస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించి మలుపుల దగ్గర హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అలాగే కంపచెట్లు తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి



మండలం లోని వివిధ గ్రామాలకు వెళ్లె రహదారులపై ప్రమాదపరితంగా మలుపులు ఉన్నాయి. మలుపుల దగ్గర ఎన్నో ప్రమాదాలు జరిగిన సంఘటనలు లేకపోలేదు. అధికారులు స్పందించి చొరవ తీసుకొని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాల నుంచి వాహనదారులను రక్షించాలి.

- తుపాకుల వెంకటేష్ , పెద్దకొత్తపల్లి

రైతును పొట్టన పెట్టుకున్న కేంద్రం

- పెబ్బేరులో సీఐటీయు నిరసన



పెబ్బేరు : బీజేపీ హర్యానా ప్రభుత్వాలు యువరైతు శుభకరణ్ సింగ్‌ను పోలీసులచే కాల్చి చంపారని సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు , జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ , సీపీఐ(ఎం) కార్యదర్శి ఎండీ పెద్ద కాజా ఆరోపించారు. శుక్రవారం పెబ్బేరు చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు యువ రైతు అమరవీరునికి నివాళులర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పంజాబ్ బార్డర్ లోని నిరసన చేస్తుండగా రైతు శుభకరన్ సింగును క్రూరంగా హత్య చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యతిరేక దోరణితో కొనసాగుతుందని అన్నారు. రైతుల హక్కులను కాలరాస్తూ గిట్టుబాటు ధరను కల్పించకుండా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వం రైతు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మిక సంఘ బిసన్న తిరుపతి చెన్నయ్య రాముడు రాజు భాను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యం మెరుగుపడుటకు ప్రత్యేక కృషి

- జిల్లాలో 64మంది నర్సింగ్ ఆఫీసర్లకు నియామక పత్రాలు అందజేత
- ప్రజా ఆరోగ్యంకు ఆరోగ్య సేవలతో కృషి చేయాలి
- డి.సి.హేచ్.స్.డాక్టర్ కే.ఎన్.రమేష్ చంద్ర..



నవ తెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.317 మరియు జోనల్ విధానంలో ఇటీవల ప్రభుత్వ నిర్వహించిన (స్టాఫ్ నర్సులు) నర్సింగ్ ఆఫీసర్లను నియామకంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాకు 66మందిని కేటాయించగా నేడు 64 మంది విధుల్లో చేరినట్లు జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కే.ఎన్.రమేష్ చంద్రా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని అచ్చంపేట ఏరియా ఆసుపత్రికి 26 మందిని, కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రికి 26 మందిని, అమ్రాబాద్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి 14 మందిని కేటాయించినట్లు తెలిపారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖను ప్రథమంగా బలోపేతం చేయాలని దృక్పథంతో పనిచేస్తుందని, జిల్లాలోని ప్రజా ఆరోగ్యం మెరుగుపడుటకు ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు.గతంలో కాంట్రాక్ట్ విధానంలో పనిచేసిన స్టాఫ్ నర్సులు నేడు రెగ్యులర్ నర్సింగ్ ఆఫీసర్లుగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకం చేసిందని ఇకపై గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మెరుగైన ఆరోగ్య సేవలు అందించుటకు కృషి చేయాలని కోరారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి ప్రజా ఆరోగ్యం మెరుగు పడుటకు నర్సింగ్ సేవలు ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిడెంట్ పద్మ,సీనియర్ అసిస్టెంట్లు కామేశ్వరి, అరుణాదేవి,శ్రీదేవి నర్సింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి భూలీల సమేత కళ్యాణం





నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్‌లో శతాబ్దాల కాలంగా ప్రతి సంవత్సరం జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి, భూలీల సమేత ఉత్సవం శుక్రవారం రంగ రంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి గ్రామ మాజీ సర్పంచ్ వి.సత్యం వాన మేరకు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహలు పాల్గొని పూజలు చేసి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం దేవాలయ ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులకు, ఎంపీటీసీలకు, సర్పంచులకు శాల్వాలు కప్పి పూలదండలలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్, మండల ప్రజా ప్రతినిధులు, దేవాల్ తిర్మలాపూర్ శ్రీనివాసులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

నేడు రథోత్సవం..

మండలంలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో శనివారం(పౌర్ణమి) జాతర సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి భూలీల సమేతంగా రథోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ వి.సత్యం, ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాతరలో జరిగే రథోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు

ఆలయంలో శివస్వాములకు అన్నదానం



ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయం అర్చకులు కిష్టాచార్యులు అధ్వర్యంలో శివ దీక్ష వహించి శివ స్వాములకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు... అంతకుముందు ఆలయంలో భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేకపూజలు చేసారు. ఈ కార్యక్రమంలో బోయ మల్లన్న గురుశివ,దర్శల్లి,ధరూర్ రవి, సీతారాములు, చిన్న కిష్టన్న, బక్రరవి, మెడికల్ రవి,గోపిరెడ్డి, గవ్వల సీతారాములు, ఎరుకలి సవారన్న తదితరులు ఉన్నారు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ - ఆత్మకూరు

వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో అక్షర టెక్నో స్కూల్ లో స్వయం స్వయం స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఉండి విద్యార్థులకు విద్యా బోధనను అందించారు.ఈ సందర్భంగా స్కూలు యాజమాన్యం ఎస్ నాగేశ్వర్,బీ దామోదర్ ,కే మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ఈనాటి పిల్లలే రేపటి పౌరులు విద్యార్థిని విద్యార్థులు మంచి వినయంతో సుగుణాలు కలిగి ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదువును అభ్యసించాలని విద్యార్థులకు వారు సూచించారు, కృషి ఉంటే మనిషి ఋషులవుతారని సూక్తి నీ తెలిపారు. ఇప్పటి నుండే కష్టపడి చదివితే వై చదువుల్లో విజయం తప్ప అపజయము ఉండదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే,'డీఈవోగా అక్షయ ఎంఈఓగా కే తన్మయి, హెడ్మాస్టర్ గా దినేష్, వైస్ ప్రిన్సిపల్ శైలజ, వారితో పాటు అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



వతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్ గా యోగేశ్వర్, డీఈవోగా అఖిల హెచ్ఎంగా చరణ్ తేజ్, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన మొదటి బహుమతి చరణ్ తేజ రెండవ బహుమతి నీలిమ మూడవ బహుమతి అఖిల నిలిచారు. విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ నాయక్ మహేష్ మౌలానా బాలు శేఖర్ నాయుడు శ్వేత సీఆర్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రిమీ సంహారక మందులపై డీలర్లకు శిక్షణ



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని శుక్రవారం మండల కేంద్రం లోని ఏవో కార్యాలయం, గద్వాల ఏవో కార్యాలయంలో పెస్టిసైడ్స్ డీలర్ల సమావేశం జరిగిం. ఈ సమావేశంలో జిల్లా అధికారి గోవింద నాయక్ ధరూర్ ఏవో శ్రీలత ఏవో ప్రతాపు మాట్లాడుతూ డీలర్లు తమ లైసెన్సులను అదేవిధంగా ఇతర పెస్టిసైడ్స్ వివరాలు ఎలా పొందపరచాలని ఆన్‌లైన్ ద్వారా క్రయ విక్రయాలు నమోదు చేసుకునే విధంగా వివరాలను శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అనుమతి పొందిన క్రిమీ సంహరక మందులు మాత్రమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , మండల అధికారులు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

26న ఉమ్మడి జిల్లా తెలంగాణ యాదవ జర్నలిస్టుల మహాసభ

నవతెలంగాణ - వీపనగండ్ల

ఉమ్మడి మహబూబ్నగర్ తెలంగాణ యాదవ జర్నలిస్టుల అసోసియేషన్ ప్రథమ మహాసభ 26న 10 గంటలకు నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్డు పక్కన ఉన్న సింగిల్ విండో కార్యాలయం హాల్లో సమావేశం నిర్వహించనున్నట్లు టీ వై జే ఏ జిల్లా నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి టీ వై జే ఏ రాష్ట్ర నాయకులు హాజరు కావడం జరుగుతుందని , ఉమ్మడి జిల్లాలోని యాదవ జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



నీటి లీకేజీని సరి చేయాలి : రవి

నవ తెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని సీపీఎస్, జీపీఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రారంభ గేటు దగ్గర మిషన్ భగీరథ నీరు వృధాగా పారుతూ పాఠశాల ఆవరణంలో దుర్వాసనతో బురదమయంగా మారింది. దీంతో శుక్రవారం సీపీఐ(ఎం) గ్రామ కమిటీ కార్యదర్శి పి.రవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే గేటు నుంచి హైస్కూల్‌కు వెళ్లే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా ఉందన్నారు. అధికారులు స్పందించి వెంటనే మిషన్ భగీరథ నీరు లీక్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎమ్మెల్యే లాస్య నందితకు నివాళి..



నవతెలంగాణ-వెల్దండ

ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లాస్య నందిత చిత్ర పఠం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలం మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ కడారి కృష్ణయ్య, సింగల్ విండో డైరెక్టర్ శేఖర్, మాజీ సర్పంచులు శ్రీను నాయక్, సాజ నాయక్, జంగయ్య, కృష్ణారెడ్డి, బాలరాజ్, రవికుమార్ గౌడ్, నాగయ్య, శ్రీనివాస్, హంజ నాయక్, ఏకుల శీను, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

డీలర్లతో వ్యవసాయ అధికారి సమావేశం



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో శుక్రవారం సీడ్స్ ఫర్టిలైజర్ మందుల దుకాణాల యజమానులతో మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీడ్స్ ఫర్టిలైజర్ లైసెన్సులు ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేసుకోవాలని శిక్షణ నిర్వహించి పలు సూచనలు, సలహాలను అందించారు. దుకాణాలలో అమ్మే ప్రతి ప్రోడక్ట్‌ను ప్రతి కంపెనీని ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ప్రతినెల ప్రోడక్ట్‌కు సంబంధించి కంపెనీలకు సంబంధించినవి రైతులకు ఎన్ని అమ్మారు పూర్తి సేల్ రిపోర్టు వివరాలు వ్యవసాయ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

ఘనంగా పది ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు



నవ తెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్షల్లో కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలబడాలని, అలాగే రాష్ట్రస్థాయిలో పాఠశాలకు గుర్తింపుని తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో మంచి మార్గంలో నడిచి తల్లిదండ్రులకు, గురుకుల పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి. ముఖ్య అతిథిగా ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, ఎంఈఓ భాస్కర్ రెడ్డిలు మాట్లాడుతూ భవిష్యత్తులో గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వాలు ఎంతో నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అధికారులపై చర్య తీసుకోవాలి : ఏఐటీయూసీ

నవ తెలంగాణ-కందనూలు



దేశ రాజధాని ఢిల్లీలో రైతు సమస్యలపై ఆందోళనలు చేస్తున్న రైతులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి శుభ కరణ్ సింగ్ యువ రైతును పొట్టన పెట్టుకున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ డిమాండ్ చేశారు. రైతాంగానికి వ్యతిరేకమైన రైతు చట్టాలను రద్దు చేసి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులతో చర్చ లు జరిపి సమస్యలు పరిష్కరించి రైతులకు గిట్టుబాటు ధరలు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాల్పులపై సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. గతం లో రైతులపై బుల్డోజర్లు, లారీలు, టిప్పర్లతో రైతులు ఆందోళన చేస్తున్న స్థలంలో బీభత్సం సృష్టించి పదుల సంఖ్యలో రైతుల మరణానికి కారణం అయ్యారని, ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ హత్యలేనన్నారు. ఢిల్లీలో రైతులపై జరిగిన కాల్పులను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

జర్నలిస్టుపై దాడి చేసిన వారిని శిక్షించాలి : గౌతమ్



నవతెలంగాణ- కందనూలు

సీనియర్ యూట్యూబ్ జర్నలిస్ట్ శంకర్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా మెంబర్ కోట్ల గౌతమ్ శుక్రవారం డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాడన్న కారణంతో జర్నలిస్టు శంకర్‌పై దాడి చేయడం సరికాదన్నారు. గురువారం రాత్రి జర్నలిస్టు శంకర్‌పై హత్యాయత్నం జరిగిందని, చుట్టుపక్కల వారు పెద్ద ఎత్తున రావడంతో దుండగులు పారిపోయారని లేకపోతే జర్నలిస్టు శంకర్‌ను హత్య చేసే వారన్నారు. మీడియాకు స్వాతంత్ర్యం ఉండాలని భయపడి పని చేసే పరిస్థితిలో మీడియా ఉంటే అది సమాజానికి, ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. జర్నలిస్టులు చేసే విమర్శలను ప్రభుత్వాలు స్వీకరించాలి. ఆ విమర్శలు నచ్చకపోతే ప్రతి విమర్శలు చేయాలి. అంతేగాని భౌతిక దాడి చేయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. జర్నలిస్టులపై దాడి చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనన్నారు. దాడి వెనుక ఉన్న వ్యక్తులను అరెస్టు చేసి శిక్షించాలని, జర్నలిస్టు శంకర్ చికిత్స ఖర్చులు ప్రభుత్వం భరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో గడిచిన రెండు నెలల కాలంలో ఇప్పటికే ఐదుగురు జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరిగాయన్నారు. దాడులను అరికట్టాలని లేకపోతే అంతిమంగా అది ప్రభుత్వానికి కీడు చేస్తుందని హెచ్చరించారు.

కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పనిచేయాలి

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ-కల్వకుర్తి

రాబోయే పార్లమెంటు ఎన్నికలలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని కేసీఆర్ ఫంక్షన్ హాలులో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నహాక సమావేశం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి, గద్వాల జెడ్పి చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య యాదవ్, నాగర్‌కర్నూల్ జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పార్లమెంటు స్థానాలలో విజయం సాధించేందుకు పార్టీ ప్రణాళికలు రూపొందించిందన్నారు. ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేస్తుందన్నారు.

ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించా లని కోరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో మెజార్టీ ఇచ్చే విధంగా కార్యకర్త లందరూ పనిచేయాలని కోరారు.

ప్రజా సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్‌కు మెజార్టీ ఎంపీ సీట్లు కట్టబెడితే ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఇక నిధులు తీసుకువస్తా మన్నారు. గత పాలకుల వల్ల తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి విషయంలో నష్టపోయిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేస్తుందని చెప్పారు. 500 కే వంట గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేస్తామన్నారు. ఈ సమావేశం లో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, సంజీవ్ యాదవ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ కె.సీతారామారావు



నవతెలంగాణ- కందనూలు

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ చీఫ్ సూపరింటెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, కళాశాల ప్రిన్సిపల్స్‌తో సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి భరోసా కల్పించాలన్నారు. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయన్నారు. ఇంటర్ పరీక్షలకు మొదటి సంవత్సరం 6,837 విద్యార్థులు, రెండవ సంవత్సరం విద్యార్థులు 7,034, మొత్తం 13,871 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్న పత్రాలు కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు ప్రారంభమయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని ఆయా శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో ఇంటర్మీ డియట్ నోడల్ అధికారి వెంకటరమణ, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, చీఫ్ సూపరింటెండెంట్స్ పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

- విద్యార్థులకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలు

నవ తెలంగాణ- కందనూలు

జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నాగర్‌కర్నూల్‌లో



నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు మాట్లాడారు. సైన్స్ టాలెంట్ టెస్ట్ వల్ల ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యం వెలికి తీయడానికి ప్రయోగాలపై అవగాహన కల్పించడానికి ప్రాజెక్టు వివరాలను నమోదు చేయడానికి సైన్స్ విషయాల పట్ల అభిరుచి కలిగించడానికి ఉపయోగపడుతుందన్నారు. జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 6 నుంచి 9వ తరగతిలకు మండల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు శుక్రవారం జిల్లాస్థాయిలో పాల్గొన్నారని తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించిన సైన్సు ప్రయోగాలపై కార్యశాలలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సైన్స్ కిట్స్ అందజేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు శనివారం ఉదయం 10గంటలకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం నాగర్‌కర్నూల్‌లో ఆన్‌లైన్‌లో రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ నిర్వహిస్తామని వారు తెలిపారు.

నీటి సమస్యల పల్లెలను గుర్తించి ప్రతిపాదనలు పంపించాం

- ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ హేమలత
- వేసవిలో నీటి ఎద్దడికి నివారణ చర్యలు తీసుకుంటున్నాం

నవతెలంగాణ-అచ్చంపేట

వేసవికాలం సమీపిస్తున్నడంతో త్రాగునీటి సమస్యలు ఉన్న పల్లెలను గుర్తించి సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు ప్రణాళికలు సిద్ధం చేసి పంపించినట్లు అచ్చంపేట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ హేమలత తెలిపారు. శుక్రవారం ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. గ్రామపంచాయతీలో ఉన్న వాటర్ ట్యాంకుల పరిశుభ్రతను స్పెషల్ ఆఫీసర్లకు, గ్రామపంచాయతీ సెక్రటరీలకు అప్పగించామన్నారు. అచ్చంపేట డివిజన్ పరిధిలోని లింగాల, బల్మూరు, అమ్రాబాద్, అటవీ ప్రాంతంలోని చెంచు గుడాలను పరిశీలించి నీటి సమస్యలు గుర్తించి పరిష్కారమార్గానికి ప్రణాళిక రూపొందించి ప్రతి కుటుంబానికి అందించే విధంగా కృషి చేస్తున్నామని హేమలత తెలిపారు. వివిధ గ్రామాల్లో గుర్తించిన తాత్కాలిక సమస్యల మనమాత్తుల కోసం అధికారులకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. తకొన్ని గ్రామ పంచాయతీలలో పైప్‌లైన్‌ల పనుల జరుగుతున్నాయన్నారు. పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేసి ప్రతి కుటుంబానికి తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని వాటర్ ట్యాంకులను 15రోజులకోసారి శుభ్రం చేయాల్సిన బాధ్యత ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులపైన ఉందన్నారు. నీరు జీవకోటికి ప్రాణ ఆధారం. గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు, అటవీ ప్రాంతంలో నివాసం ఉన్న చెంచుగుడాలకు గిరిజన తండాలకు ప్రత్యేక చదువుతో త్రాగునీటిని సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని డీఈ తెలిపారు.

పల్లెల్లో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించడంతో ప్రతి గ్రామపంచాయతీలో వాటర్ ట్యాంకులను శుభ్రం చేయవలసిన బాధ్యత గ్రామపంచాయతీపైన ఉంద ని గుర్తు చేశారు. ప్రతి గ్రామ పంచాయతీలోని వాటర్ ట్యాంకులలో నీటిని పరీక్ష చేసి ప్రజలకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గాలని ఏజెన్సీ ప్రాంతాలకు గిరిజన తరాలకు చెంచుపేటలకు నిరంతరంగా త్రాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకొని దాని ప్రకారంగా ప్రతి కుటుంబానికి తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు కోసారి వాటర్ ట్యాంకులను శుభ్రం చేయవలసిన బాధ్యత వారిపై ఉందన్నారు.

ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు వారధిగా అధికారులు పనిచేయాలి

- ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్
- అధికారులకు బదిలీలు, రిటైర్‌మెంట్లు సహజం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులకు ప్రజలకు అధికారులు సమన్వయంతో పని చేసి మనలను పొందాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా పని చేస్తున్న కృష్ణయ్య బదిలీ అయ్యారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళ నాన్ని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అధికారి చట్టపరిధిలో పనులు చేస్తూ న్యాయ పరిధిలో ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా పనిచేసిన రోజే ప్రజల మన్ననలు, ప్రతినిధుల మన్ననలు పొందుతారన్నారు. అధికారులకు బదిలీలు, రిటైర్‌మెంట్‌లు సర్వసాధారణమన్నారు. కానీ పని చేసిన చోట నీతి నిజాయితీగా పనిచేసి ప్రశంసలు పొందాలన్నారు. అలాగే గ్రామాల అభివృద్ధికి తోడ్పడి గ్రామాలకు వన్నెలు తేవాలని వారు సూచించారు. బదిలీపై వెళ్తున్న



కృష్ణయ్యను ఎంపీపీ, జడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, ఎంపీటీసీలు రవికుమార్, ఖాజా తదితరులు శాలువాలు కప్పి పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. అలాగే నూతనంగా వచ్చిన ఎంపీడీవో నాగేందర్‌ను శాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి గ్రామపంచాయతీ సెకరెటరీ నాగ శేషు, పెదకారుపాముల గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మయ్య, అలాగే అన్ని గ్రామాల గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఎంపీడీవో కార్యాలయ ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-ఉప్పునుంతల


మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 39మంది ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించి తమ పాత్రలకు న్యాయం చేశారు. ఛాత్ర ప్రధానోపాధ్యాయురాలిగా సమీర, ఛాత్ర విద్యాశాఖ మంత్రిగా రవితేజ, ఆర్‌జేడీగా అఖిల, కలెక్టర్‌గా పూజ, డీఈఓగా శ్రావణి, డిప్యూటి ఈఓగా యశ్వంత్, ఎంఈఓగా సంగీత వ్యవహరించారు. ఛాత్రోపాధ్యాయులుగా మంచి నైపుణ్యం ప్రదర్శించిన రహీమ్, నందిని, సంజన, యోగేందర్, నరేశ్, భానుప్రసాద్, పూజ, అఖిలలు సబ్జెక్టుల వారీగా బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుని పాత్ర క్లిష్టమైనదని, సమాజాభివృద్ధికి కీలకమని, నేటి విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయ వృత్తి గొప్పదనాన్ని తెలుసుకుంటారన్నారు. గెలుపొందిన ఛాత్రోపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, లక్ష్మారావు, శ్రీనివాసమూర్తి, అనురాధ, అనసూయ, సత్యనారాయణ, సతీష్, చంద్రశేఖర్, కల్పన, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, కమలేకర్ నాగేశ్వరరావు, పర్వతాలు, అనిత, శ్రీలత, అజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

25 న మట్టి వాసన పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని నేషనల్ హైస్కూల్‌లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 25న ప్రముఖ కవి యడవల్లి నాగరాజు రచించిన "మట్టి వాసన" కవిత్వ పుస్తకావిష్కరించనున్నట్లు నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్ష, కార్యదర్శులు వనపట్ల సుబ్బయ్య, పి.వహీద్‌ఖాన్ తెలిపారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పెబ్బెటి మల్లికార్జున్ హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమానికి కవులు, సాహిత్య అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఆయన కోరారు.

విజయవంతమైన నేత్ర వైద్య శిబిరం



కందనూలు : జిల్లా రిటైర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం సర్వేపల్లి రాధాకృష్ణ భవన్‌లో మెడివిజన్ హైదరాబాద్ వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి జిల్లా అధ్యక్షులు జే.రామచంద్రారెడ్డి ప్రారంభించి నేత్ర వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన మెడివిజన్ ఆస్పత్రి యజమాన్యానికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అన్ని రకాల ఉద్యోగస్తులకు ఉచితంగా ఈహెచ్ఎస్ సౌకర్యంతో నేత్ర వైద్య చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 48మంది విశ్రాంత ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు నేత్ర పరీక్షలు చేసి తగిన సలహాలు ఇచ్చారు. ఇందులో నుండి కేటరాక్ట్ ఆపరేషన్ అవసరమైన 11మందిని గుర్తించి హైదరాబాదులోని మెడివిజన్‌లో ఉచిత ఆపరేషన్ కొరకై తీసుకెళ్లారు. కార్యక్రమంలో మెడివిజన్ వైద్య సిబ్బంది స్వరూప్ రెడ్డి, జగదీష్, విశ్రాంత ఉద్యోగస్తుల కోశాధికారి వెంకటశెట్టి, మండల కార్యదర్శి యుగంధర్ రెడ్డి, పాండు, ప్రభాకర్, వేణుగోపాల్,నర్సింహ గౌడ్, సుదర్శన్ గౌడ్ తోపాటు విశ్రాంత ఉద్యోగస్తులు, పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంలో యువత ముందుండాలి

- డీఆర్‌డీఏ పీడీ, జిల్లా స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేష్

నవతెలంగాణ-కందనూలు

ఓటు హక్కును వినియోగించుకోవడంతో యువత ముందుండాలని డీఆర్‌డీఏ పీడీ, జిల్లా స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేష్ అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో క్రమబద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యం అనే అంశంపై పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశం, ప్రజలే ప్రభుత్వాలను ఏర్పాటు చేసే విధానంలో ఓటు హక్కు విలువైనదన్నారు. ఓటుతో దేశాన్ని భవిష్యత్తును మార్చుకోవాలని చెప్పారు. ఓటు హక్కు ప్రజలందరికీ సమానంగా ఉంటుందన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏప్రిల్ 1, 2024 నాటికి 18ఏండ్లు నిండిన యువతీ యువకులు



నూతన ఓటరుగా ఫారం-6 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్ల నిండిన యువతీ, యువకులు ఆన్‌లైన్ ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కలిగిస్తూ తోటి వారిని ప్రోత్సహించాలని కోరారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బూతు లెవల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరు నమోదుపై విద్యార్థులు విస్తృత అవగాహన కలిగి ఉండాలన్నారు. యువత ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఓటు చైతన్యానికి నిర్వహించే స్వీప్ కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి ఓటర్ ప్రతిజ్ఞను చేయించి, ఓటు విశిష్టత నూతన ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా, డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ లక్ష్మీనారాయణ, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, లెక్చరర్ మల్లికార్జున్, ఏపీడీ శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు, డీఆర్‌డీఏ కార్యాలయ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

రేపు మీ సేవ ఫ్రాంచైజిలకు పరీక్ష



నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లాలో మీ - సేవ కొత్త ఫ్రాంచైజీల పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 25న ఆదివారం జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 10:30 గంటలకు నిర్వహించే పరీక్ష కు హాజరు కావాలనికలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజ రయ్యే అభ్యర్థులు ఏదైనా ఫోటో ఐ డీ ప్రూఫ్ పాన్‌కార్డ్/ఆధార్ కార్డ్ తో పాటు మీసేవా అక్నాలెడ్జ్ మెంట్ స్లిప్‌ను తమ వెంట తీసుకు రావాలని సూచించారు. ఈ నెల 25న నిర్వహించే పరీక్షకు జిల్లావ్యాప్తంగా 334 మంది హాజరయ్యే అవకాశం ఉందని, పరీక్ష నిర్వహణ కు కావా ల్సిన అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపా ల్‌ను ఆదేశించారు. 25న జరిగే పరీక్ష ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహం 1:00గంట వరకు కొనసాగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రానికి సెల్ ఫోన్, చేతి గడియారాలు తదితర పరికరాలు అనుమతించబడవని అభ్యర్థులు ఈ విషయం గమనించాలని కలెక్టర్ సూచించారు.

ఎమ్మెల్యేకు వినతి



క్రిష్ణా : మండలంలోని కృష్ణ, బీమా నదులున్న నదిలో నీరు లేక వెలవెలబోతున్నాయని, కనీసం పశువులకు, పక్షులకు కూడా నీరు లేక ఎండిపోయాయని వెంటనే నీరు అందించేటట్లు చర్యలు చేపట్టాలని నది తీర ప్రాంత రైతులు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి శుక్రవారం వినతి పత్రం అందించారు. కృష్ణ మండలంలో రెండు నదులు పారుతున్న యాసంగిలో సాగుకు నీరందకపోవడంతో పంటలు ఎండిపో తున్నాయని అధికారులకు విన్నవించిన పట్టించుకో వడంలేదని ఎమ్మెల్యేకు వివరించారు. కర్ణాటక ప్రభుత్వం ఎక్కడికక్కడే నీళ్లను నిలుపు కుంటున్నారని, దీంతో దిగువకు నీరు రావడంలేదని రైతులు పేర్కొన్నారు. కృష్ణా మండలంలో రెండు నదులు పారిన ఈ ప్రాంత రైతులకు సాగు, తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, మన ప్రాంత ంలోని నీటిని నిల్వ చేసుకునే విధంగా ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కర్ణాటక ప్రభుత్వం అధికారులతో మాట్లాడి నీరదించే విధంగా పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు లంకె దేవేంద్రప్ప, ప్రతాప్ గౌడ, అంజప్ప, శరణప్ప, కృష్ణ, నాయకులు లక్ష్మీనారాయణ గౌడ, వీరేంద్ర పాటిల్, పల్లె సురేష్, రాజప్ప గౌడ, ఆంజనేయ గౌడ ఉన్నారు.



చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : ఎస్పీ

నారాయణపేటటౌన్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. శుక్రవారం వచ్చే నెలలో ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటున్న మధుప్రియ, మల్లేశ్వరి,తిలక్సింగ్, రంజిత్ కుమార్‌లను జిల్లా ఎస్పీ కార్యాల యంలో ఎస్పీ శాలువాలతో సన్మానించి అభినందించారు. గత జనవరి 12వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు విజయవాడలో జరిగిన జాతీయస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ మహిళ క్రీడలలో ఆర్.స్వప్న(గుర్లపల్లి), జాతీయ స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ క్రీడల్లో బంగారు పతకాలు సాధించిన జస్వంత్ గౌడ్,ఆర్.మోహన్, శివాని, జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక య్యారు.విద్యార్థులకు షుటింగ్ బాల్ క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తూ జాతీ య ,అంతర్జాతీయ స్థాయి క్రీడలకు పంపుతున్న షుటింగ్ బాల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రిటైర్డ్ పీఈటీ గోపాలంను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి చదువుతోపాటు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని తెలిపారు. క్రీడలు ఆడడం వల్ల శరీర దారుఢ్యంతో పాటు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.

ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యం

• కాడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి



కోస్గి : గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాల్లో ఆర్థిక భరోసా నింపడమే ప్రభుత్వ లక్ష్యమని కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం గుండుమల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో కలిసి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి-124, షాదీ ముబారక్-06 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులను కేటాయిస్తున్నారని , వాటిని సక్రమంగా అమలు చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మధుకర్ రావు, జెడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి, తహసీల్దార్ పాండు, మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, ఆర్ఐ వెంకట్రాములు, సీనియర్ అసిస్టెంట్ భీమమ్మ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను పాఠశాలకు పంపించాలి

• ఎంపీడీవోచిన్నయ్య



గట్టు : ప్రతిరోజు విద్యార్థులను పాఠశాలకు పంపించాలని ఎంపీడీవో చిన్నయ్య విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. శుక్రవారం బలిగేర, మాచర్ల గ్రామంలో ఎంపీడీవో చిన్నయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ గ్రామా లలో పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మాచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గత మూడు రోజు ల క్రితం కలెక్టర్ సంతోష్ కుమార్ సందర్శించగా 10వ తరగతి విద్యార్థు లతో ముఖాముఖిగా పాల్గొన్నప్పుడు పాఠశాల ఉపాధ్యా యులు 19 మంది విద్యార్థులు పాఠశాలకు రావడంలేదని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారని పేర్కొ న్నారు.దీంతో గత రెండు రోజుల నుంచి ఎంపీడీవో , పంచాయతీ కార్యదర్శి విద్యార్థుల ఇంటికి వెళ్లి పాఠశాలకి పంపించాలని వారి తల్లిదండ్రులతో మా ట్లాడి 13 మందిని పాఠశాలలో చేర్పించినట్లు వివరించారు. లాంగ్ డ్రా పౌట్ విద్యార్థుల జాబితాను సేకరించి, విద్యార్థుల గ్రామాలను విజిట్ చేసి వారి తల్లిదండ్రులతో మోటివేషన్ చేసి పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేవిధంగా, తల్లిదండ్రులు పాఠశాలకు పంపే విధంగా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఎంటీఎఫ్ పౌండేషన్ కార్యకర్త బాసు నర్సన్న , తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. ఒకరికి స్వల్పగాయాలు



క్రిష్ణా : మండలంలోని గుడెబల్లూర్ గ్రామం జాతీయ రహదారి 167 పై టై రోడ్డు దగ్గర శుక్రవారం ప్రమాదవశాత్తు ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కుసుమూర్తి గ్రామా నికి చెందిన రవి కుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి.గాయలైన వ్యక్తిని రాయచూరు ఆసుపత్రికి తరలి ంచారు, కృష్ణ నుంచి గుడెబల్లూర్ గ్రామ టై రోడ్డుకు వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని, అదృష్టవశాత్తు ప్రమాద సమయంలో వాహనాలు రాకపోవడంతో భారీ ప్రమాదమే తప్పిందని స్థానికులు పేర్కొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

క్రిష్ణా : టీఎస్‌యూటీఎఫ్ కృష్ణ మండల కమిటీని శుక్రవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శివరాజ్, ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా వినోద్, జ్యోతి కోశాధి కారిగా శంకర్, మండల కార్యదర్శులుగా నాగరాజు, నాగభూషణం, సోమ నాథ్ రెడ్డి, హనుమాన్ దాస్, రేణుక, మండల్ ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సోమనాథ్, సభ్యులుగా అర్చన, అర్జున్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, ఆడిట్ కమిటీ కన్వీనర్ శివశంకర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

26న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గద్వాలకు రాక

గట్టు : పార్లమెంటు ఎన్నికల సందర్భంగా గద్వాల నియోజకవర్గనికి తెలంగాణా బీఎస్పీ అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ నెల 26న గద్వాలకు వస్తున్నట్లు గద్వాల్ నియోజకవర్గ బీఎస్పీ ఇంచార్జి బండారి సునంద్ తెలిపారు. శుక్రవారం ముఖ్యనాయకులతో సమావేశమై ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జమ్ముచేడు సి.ఎన్.జీ ఫంక్షన్‌హాల్‌లో జరిగే సమావేశానికి బీఎస్పీ కార్యకర్తలు, బహుజన నాయకులు మండల , గ్రామ నాయకులు, ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నిరంతరంగా .. విద్యుత్ సరఫరా చేయాలి

• ఎస్ఈ వీ.ప్రభాకర్



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లాలో వ్యవసాయ రంగంతో పాటు గృహ వినియోగదారులకు కోతలు లేకుండా నిరంత రాయంగా విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకో వాలని ఎస్ఈ వీ.ప్రభాకర్ సూచించారు. శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు, విద్యుత్ సిబ్బందితో ఎస్ఈ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్‌అంతరాయం లేకుండా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్‌పై స్థానిక సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలో అనాధికారికంగా విద్యుత్ కోతలు లేకుండా సిబ్బందికి తగిన జాగ్రత్తలు సూచనలు చేశారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే స్పందించాలని అన్నారు. విద్యుత్ వినియోగదారులు ఎవరైనా విద్యుత్ సమస్యలపై సిబ్బందికి ఫోన్ చేసినట్లయితే సరైన సమాచారం ఇచ్చి పరిష్కార దిశగా కృషి చేయాలని అన్నారు. సిబ్బంది విధి నిర్వహణ అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాం క్షించారు. విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పట్ల ఎవరైనా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే అట్టివారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఈ సంజీవరెడ్డి, ఏడీఈ నందకిషోర్, వివిధ మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : ఎంపీపీ



గట్టు : విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరో హించాలని ఎంపీపీ విజయ్ కుమార్ సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో వార్షికోత్సవం, 10వ తరగతి, ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలోనే నిర్మితమవుతుందని అన్నారు. పాఠశాలయే విద్యార్థులకు మొదటి సమాజం అ న్నారు. కేజీబీవీ నుంచి విడిపోతున్న 10 తరగతి. ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు , తల్లిదండ్రులకు , ఈ ప్రాం తానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాం క్షిం చారు. విద్య ఆవశ్యకత, సామాజిక రుగ్మతలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించడం, మద్యాన్ని సేవించడం వల్ల జరిగే అనర్థాలపై తల్లి దండ్రులకు తెలియజేయాలని విద్యార్థులకు అవ గాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో ప్రతిభా కనబరిచిన ఉత్తమ ఉపాధ్యాయులను ,విద్యార్థులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరి గాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషలాఫీసర్ గుంటి గోపీలత, రాయపురం ఎంపీటీసీ రంగస్వామి, అంగడి బసవరాజు , మేస్త్రీ తిమ్మప్ప , మాజీ సర్పంచ్ ధనలక్ష్మీ , రమేశ్ , రజుసాగర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విధులు పట్ల నిర్లక్ష్యం తగదు : ఎంపీడీఓ



ఉండవల్లి : అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మనపాడు మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో కొనసా గుతున్న నర్సరీలలో నూరు శాతం మొక్కలు ఉండాలని, 100 మంది తగ్గకుండా ఉపాధి కూలీలు పనిచేయాలని,ఉపాధి సిబ్బంది టెక్నికల్ అధికారులు చొరవ తీసుకో వా లన్నారు. ఎండాకాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. విధుల పట్ల అధికారులు బాధ్యత రాహితంగా ప్రవర్తిస్తే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తప్పవని వారు హెచ్చ రించారు. హరితహారం కింద నాటిన మొక్కలు కాపాడాలని. కూలీలకు గిట్టుబాటు కూలి పడే విధంగా పనులు కల్పించి ఉపాధి మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామకృష్ణ , ఏ పీ ఓ లాలునాయకు పాల్గొన్నారు.

వాహనాలకు వేలం

ఊట్కూర్ : మక్తల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆధ్వర్యంలో గుర్తింపు లేని వాహనాలకు వేలం వేశారు. వేలంలో మొత్తం 16 వాహనాలు అందులో 15 ద్విచక్ర వాహనాలు, ఒక టాటా ఏసీఈ వాహ నం మొత్తం 16 వాహనాలను హైదరా బాద్‌కు చెందిన ఎండీ బషీర్ రూ. 1,10,000/-లకు వేలం ద్వారా దక్కిం చుకున్నారు. వాహనాల వేలంలో వచ్చిన అమౌంట్ మొత్తాన్ని ప్రభుత్వ ట్రెజరీకి డీడీ రూపంలో చెల్లించడం జరుగుతుందని అదనపు ఎస్పీ నాగేంద్రుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, ఎం టీ ఓ ఆర్ ఎస్ ఐ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్రప్రభుత్వ ధమనకాండను ఖండించండి

• సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్



నారాయణపేటటౌన్ : సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్), వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి అధ్యక్షత వహించగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ. రాము మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసే కార్పొరేట్ వ్యవసాయ చట్టాలను రద్దుచేసి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ గ్యారెంటీ చట్టం చేయాలని, గత ఉద్యమ సందర్భంలో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని నినాదంతో చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలిన హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుంచి తమ డిమాండ్ల సాధనకు రైతాంగం ఢిల్లీ కేంద్రానికి వస్తుండగా ఫిబ్రవరి 21న హర్యానా ప్రభుత్వం, మోడీ పోలీసులు జరిపిన కాల్పుల్లో యువరైతు శుభ కరెన్ సింగ్ అమరత్వం పొందాడు. ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ఎస్ కేఎం పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసినట్లు పేర్కొన్నారు. 16 మాసాల రెండు రోజులు ఢిల్లీ కేంద్రంగా జరిగిన ఉద్యమంలో 750 మంది అమరత్వంతో జరిగిన ఉద్యమానికి ఆనాడు జరిగే రాష్ట్రాల ఎన్నికల దృష్టిలో ఉంచుకొని దేశ ప్రధాని దేశ రైతులకు క్షమాపణ చెప్పి మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు.. ఎంఎస్పి గ్యారెంటీ చట్టం రైతులపై పెట్టిన కేసులు రద్దు చేస్తానని 750 మంది అమరత్వం పొందిన రైతు కుటుంబాలను కాపాడతానని, వీటితోపాటు ఏడు డిమాండ్లను రాతపూర్వకంగా అంగీకరించారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతో ఫిబ్రవరి 13వ తేదీన మోడీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునివ్వగా రాష్ట్రాల సరిహద్దుల్లో రోడ్లపై మేకులు కొట్టి డ్రోన్లతో బాష్ప వాయు వర్షం కురిపించి లాటీలు.. తూటాలతో విదేశీ సైన్యాన్ని ఎదుర్కొంటున్నట్లుగా దేశానికి ప్రపంచానికి అన్నం పెడుతున్న అన్నదాతపై దాడి చేయడం ప్రపంచమే నిరసన వ్యక్తం చేస్తుందని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు జరిపి ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అమరత్వం పొందిన శుభకరన్ సింగ్‌కు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కే. కృష్ణ, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఏఐపీకేఎస్ నాయకులు కొండ నరసింహులు, బీ.నారాయణ, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బీ.నరసింహ, ఏ. నరసింహ, వెంకట్రాములు, హాజీ మలాంగ్, ఉదయ్, అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాములు, అంజి, బాలకృష్ణ పిడిఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ కుటుంబాన్ని ఆదుకోవాలి : సీఐటీయూ



నారాయణపేటటౌన్: నారాయణపేట ఐసీడీ ఎస్ ప్రాజెక్టు పరిధిలో ఆగ్రహారం పేట సెక్టర్‌లో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్ అనసూయ అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం నారా యణపేట పట్టణంలో అంగన్వాడి టీచర్ అన సూయ భౌతిక కాయాన్ని సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షులు జోషి, వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కాశప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా మేము ఉంటామని ధైర్యం చెప్పారు. అనారోగ్యంతో మృతి చెందిన అంగన్వాడి టీచర్ అనసూయ కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకోవాలని కోరారు. జీవో నెంబర్ 11 ప్రకారం అంత్యక్రియల ఖర్చు నిమిత్తం రూ.20 వేలు వెంటనే అందించాలని నారాయణపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ శ్రీలత కు ఫోన్‌లో సంప్రదించి కోరారు. రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్సు వెం టనే అందించాలని, విధులు నిర్వహిస్తూ అనా రోగ్యానికి గురై మృతి చెందిన అనసూయ వార సులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

మండల కన్వీనర్‌గా బల్గేర మోజేష్



గట్టు : మండలంలోని బలిగెర గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ ఆధ్వర్యంలో మండల కమిటీ అధ్య క్షుడు, అల్‌ఇండియ అంబేద్కర్ యువజన సంఘం గట్టు మండలం కన్వనర్‌గా గట్టు మండలం, బల్లెర గ్రామానికి చెందిన మెజేష్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్, మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, డా, బాబా సాహెబ్ అంబేద్కర్ దేశా నికి చేసిన సేవలను, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను, సీద్ధాంతాలను, అలోచన విదానాన్ని గట్టుమండలంలోని ప్రతి గ్రామానికి, ప్రతి వ్యక్తికి చెరవే యాలని, మండలంలోని అన్ని గ్రామ కమిటీలు వేసి అంబేద్కర్ స్ఫూర్తిని భవి ష్యత్ తరాలకు అందేవిధంగా ప్రజలను చైతన్యం చేయాలని , సంఘంను బలోపేతం చేయలని సూచించారు.

కలెక్టర్‌కు కృతజ్ఞతలు

• రోడ్డు ఇలా .. ప్రయాణించేదెలా.. ?వార్తకు స్పందన..



నారాయణపేటటౌన్ : నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని బహార్ పేటకు వెళ్లే మార్గాన శివాజీ నగర్ (కిందికేరి) నుంచి బాహర్ పేటకు వెళ్లే పాదాచారులకు, ద్విచక్ర వాహన దారు లకు డ్రైనేజీ పై కప్పు ఎత్తుగ ఉండటంతో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెల కొంది. శుక్రవారం నవ తెలంగాణ దినపత్రికలో రోడ్డు ఇలా ..పయనించేదెలా ? వచ్చిన వార్తకు మున్సిపల్ సిబ్బం ది స్పందించారు. ఆ ప్రాంతంలో మొర్రం వేయించారు. దీంతో వార్డు ప్రజలు కలెక్టర్, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులను తీర్చిదిద్దాలి

• మండల నోడల్ అధికారి అనీల్‌గౌడ్



ఊట్కూర్ : విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకమని మండల నోడల్ అధికారి అనిల్ గౌడ్ అన్నారు. శుక్రవారం మక్తల్ మండలం దాసర్ దొడ్డి ప్రాథమికోన్నత పాఠశాలను మండల నోడల్ అధికారి అనీల్‌గౌడ్ ఆకస్మికంగా సందర్శించారు. తొలి మెట్టు కార్యక్రమం పర్యవేక్షణతో పాటు తరగతి గదిలోని పాఠ్యాంశ బోధన, పాఠశాల గ్రంథా లయం, మధ్యాహ్న భోజనం, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం హాజరు పట్టిక తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు మంచి విద్యాబుద్ధులు అంది, విద్యా వికాసం జరిగాలంటే పాఠశాలలో ఉపాధ్యాయులు ఇంటి దగ్గర తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివించాలని అన్నారు. రాబోయే ఫార్మేటివ్ అసైన్మెంట్ టెస్ట్ 4, అసైన్మెంట్ టెస్ట్-2 కు విద్యార్థులను ఇప్పటినుండే సంసిద్ధం చేయాలని, రోజు గంటపాటు గ్రంథాలయ పీరియడ్‌ను ఏర్పాటు చేసి మంచి కథల పుస్తకాలను, జనరల్ నాలెడ్జ్ తదితర ఉపయోగపడే పుస్తకాలను చదివించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపా ల్‌రెడ్డి, తెలుగు భాష ఉపాధ్యాయులు ప్రహ్లాద్ , ఉపాధ్యాయులు విధుర్ కుమార్, రవీందర్ రెడ్డి, మారుతి, రామ్ కిరణ్, వరుణ్ కుమార్, ఉపాధ్యా యురాలు మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యదర్శికి సన్మానం



ఊట్కూర్ : మండలంలోని బిజ్వార్ గ్రామ నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్‌ను గ్రామ యువకులు పొర్ల రాము, కోతి నర్సిములు, అనీల్ , యూ.అంజి ,ఎస్. నరేష్‌లు శుక్రవారం శాలువాతో ఘ నంగా సన్మానించారు. అలాగే గతంలో ఇక్కడ పనిచేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి మంజులను సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి మాట్లాడుతూ ఎప్పుడూ గ్రామస్తులకు అందుబాటులో ఉండి సమస్యల పరి ష్కారం కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

గృహప్రవేశ వేడుకల్లో .. ఎమ్మెల్యే సతీమణి



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని 2 వ వార్డ్‌లో ధరూర్ మండల ఎంపీటీసీ,మండల అధ్య క్షుడు డీ.ఆర్ శివాలీల విజయ్ కుమార్ గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి , మున్సిపల్ చైర్మన్ సతీమణి బీ.ఎస్ కళావతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మా వెంకటే శ్వర్ రెడ్డి, మహిళా నాయకురాలు రాధా, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

లాస్య నందిత మృతి బాధకరం : ఎమ్మెల్యే





నర్వ : భవిష్యత్‌లో ఎన్నో ఉన్నత పదవులను పొంది నియోజకవర్గం ప్రజలకు ఎన్నో సేవలను అందించాల్సిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో లాస్య నందిత మరణించిన విషయం తెలుసుకున్న ఆయన తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమె పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ధరూర్ : తెల్లవారుజామున హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమా దంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ దివంగత మాజీ ఎమ్మెల్యే గద్దం సాయన్న కూతురు కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆమె స్వగృహం చేరుకుని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుం బ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆత్మకి శాంతి కలగాలని భగవంతున్ని వేడుకున్నారు. ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్ పాల్గొన్నారు.